keratam.in www.digital.keratam.in

కెరటం

శనివారం, 04 ఫిబ్రవరి 2023 పేజీలు 08



# పాఠశాల పిలుస్తోంది..!!



- నేడు సెయింట్ జోసెఫ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...
- హాజరుకానున్న 60ఏండ్ల నాటి క్లాస్‌మేట్స్
- సర్వాంగ సుందరంగా ముస్తాబైన హైస్కూల్ ప్రాంగణం..
- తీపి గుర్తులు నెమరవేసుకునేందుకు తరలిరానున్న 2000మంది పైగా పూర్వ విద్యార్థులు




**శామ్, ఫిబ్రవరి03(కెరటం ప్రతినిధి)**

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు.. చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు.. వారితో కలిసి ఆడిన ఆటలు.. చిన్న చిన్న గ్యాంగ్‌లు... అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఆ స్కూల్‌లో చదువుకున్న విద్యార్థులంతా నేడు కలుసుకుని ఆనందంగా గడపనున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి దాదాపు 2వేల మంది పూర్వ విద్యార్థులు హాజరుకానున్నారు. అంతేకాదు అప్పట్లో వారికి విద్యా భోదన చేసిన టీచర్లను, బ్రదర్స్‌ను సాదరంగా ఆహ్వానించి.. వారిని ఘనంగా సత్కరించుకోనున్నారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డవారు.. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడపనున్నారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంతోషాలను గుర్తుచేసుకుంటూ సందడి చేయనున్నారు. ఇందుకోసం పూర్వ విద్యార్థుల్లోని కొందరు ఆర్గనైజర్లుగా మారి వేడుకను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పూర్తి చేస్తున్నారు. ఇందుకు బతుకునిచ్చి బడి సర్వాంగ సుందరంగా ముస్తాబై సాదరస్వాగతం పలుకుతోంది...!!







# మొక్కలతోనే మానవాళి మనుగడ

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులను చైతన్య పరచాలి
- అన్ని నర్సరీలను బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయిన వెంటనే విత్తనాలు నాటాలి
- జడ్పి సిఈవో, చుంచుపల్లి మండలం ప్రత్యేక అధికారిణి మెరుగు విద్యాలత
- ప్రశాంతినగర్ గ్రామపంచాయతీలో మెగా నర్సరీ సందర్శన



**శామ్, ఫిబ్రవరి03(కెరటం ప్రతినిధి)**

మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులను చైతన్య పరచాలని, అన్ని నర్సరీలను బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయిన వెంటనే విత్తనాలు నాటాలని భద్రాద్రికొత్తగూడెం జడ్పి సిఈవో, చుంచుపల్లి మండలం ప్రత్యేక అధికారిణి మెరుగు విద్యాలత అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, డ్రైడే – ఫ్రైడే పురస్కరించుకొని చుంచుపల్లి మండలం ప్రత్యేక అధికారిణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత చుంచుపల్లి మండలంలో నందా తండా, చుంచుపల్లి తండా, బాబు క్యాంప్, వెంకటేశ్వర కాలనీ, విద్యానగర్ కాలనీ, ప్రశాంతి నగర్‌లోని గరిమెళ్ళపాడులోని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెంట్రల్ నర్సరీ లక్ష మొక్కల అంచనాలతో ప్రశాంతినగర్ గ్రామపంచాయతీలో నిర్మించబడు తున్న మెగా నర్సరీని సందర్శించి పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత మాట్లాడుతూ మండలంలోనీ అన్ని నర్సరీలను బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయిన వెంటనే విత్తనాలను నాటి, మొక్కలు వచ్చు విధంగా చర్యలు చేపట్టాలని అందరూ పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయడం జరిగినది. ప్రతి మంగళవారం శు క్రవారం డ్రైడేను నిర్వహించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులను చైతన్య పరచాలని, వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని, అవెన్యూ, డివైడర్ ప్లాంటేషన్లకు తప్పనిసరిగా నీరు పట్టాలని, తద్వారా మొక్కలు సంరక్షించబడాలని, చెట్లకు పాదులు, సపోర్టింగ్ కర్రలు, పిచ్చి మొక్కలు తొలగింపు ద్వారా ప్లాంట్ కేర్ యాక్టివిటీస్‌లను పర్యవేక్షించాలని కోరినారు. మండలంలో ప్రతి గ్రామ పంచాయతీ హాబిటేషన్లో తెలంగాణ క్రీడా ప్రాంగణంలనూ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన అన్ని పనులను తక్షణం పూర్తి చేయాలని కోరినారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఉదయం పూట ఇంటింటికి చెత్త సేకరణ సమయంలో, ఇంటి యజమానులు తడి చెత్త – పొడి చెత్త వేరుచేసి ట్రాక్టర్‌కు ఏర్పాటు చేసిన పార్టీషన్ నందు వేరువేరుగా చెత్తని ట్రాక్టర్‌లో వేయాలని గ్రామస్తులకు తెలియజేయా లని కోరినారు. అన్ని డంపింగ్ షెడ్లలో విధిగా సెగ్రిరిగేషన్ జరగాలని, అన్ని స్మశాన వాటికలు వాడుకలోనికి తేవాలని అందుకు పంచాయతీ కార్యదర్శులకు కోరడమైనది. అన్ని గ్రామపంచా యతీలలో ఇంకుడు గుంతలు, రూఫ్ టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, మిగిలి ఉన్న (ఐహెచ్ హెచ్ఎల్) వ్యక్తిగత మరుగుదొడ్లు అన్ని తక్షణం పూర్తి చేయాలని, మిగిలి ఉన్న ఓడిఎఫ్ గ్రామ పంచాయతీలలో తక్షణం తనిఖీలు నిర్వహించి పనులు పూర్తి చేయగలరని కోరినారు. ఇట్టి కార్యక్ర మంలో వీరి వెంట ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, ఏపీఓ రఘుపతి, ఈసీ నాగరాజు, టిఏలు ఆస్మా, అనిల్, పంచాయతీ కార్యదర్శి రఘు మొదలగువారు పాల్గొన్నారు.




# మోర రవిపై పీడీ యాక్ట్ ఖండిస్తున్నాం..

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం
- సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**శామ్, ఫిబ్రవరి03(కెరటం ప్రతినిధి)**

మోర రవిపై పీడీ యాక్ట్ ఖండిస్తున్నామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. కొత్తగూడెం ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో కొత్తగూడెం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి కందగట్ల సురేందర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మోర రవిపై, పీడీ యాక్ట్ నమోదు చేయడాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. జనవరి 8న ఉదయం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం ఇఫ్టూ కార్యాలయంలో ఉన్న రవిని అశ్వాపురం పోలీసులు అక్రమంగా, అరెస్టు చేసి రవి దగ్గర అక్రమంగా ఆయుధం కలిగి ఉన్నాడని, ఎక్కడో దొరికినట్లుగా, తప్పుడు కేసును పెట్టి, ఖమ్మం జైలుకు పంపించారని, తనపై, పిడియాక్ట్ నమోదు చేస్తూ, చెంచెలగూడా జైలుకు తరలించారని, అక్రమంగా అరెస్టు చేసిన రవిపై, ఇంత క్రూరమైన పద్ధతి అవలంబించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు. గత–6నెలల నుంచి భద్రాచలం గోదావరి ముంపు ప్రాంత ప్రజల తరఫున, ఇంటి స్థలాలు కావాలని ఆ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న మోరే రవిని ప్రభుత్వం, టార్గెట్ చేస్తూ ప్రజా ఉద్యమ నాయకులను నిర్బంధించి చీకటి కేసులు, పీడీ యాక్ట్ పెట్టడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. రవిపై అక్రమ కేసులు పీడీయాక్ట్ బనా యించి జైలుకు పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కొక్కు సారంగపాణి, జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షు లు గౌని నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి ఏదులా పురం గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చిన్నారి రక్షిత్ జన్మదిన వేడుకలు

### ఆశీర్వదించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ

**శామ్, ఫిబ్రవరి03(కెరటం ప్రతినిధి)**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య మనవడు రక్షిత్ జన్మదిన వేడుకలు శుక్రవారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ చిన్నారి రక్షిత్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, మైనార్టీ మహిళ టౌన్ అధ్యక్షురాలు జరీనా, పట్టణ మహిళ అధ్యక్షురాలు వాలి, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, చంద్రగిరి సత్యనారాయణ, వెలేటి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ నాయకులు కాలం నాగభూషణం,, కాంగ్రెస్ నాయకులు పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, రామ్ నాయక్, కొండ వెంకన్న గౌడ్, చుంచుపల్లి యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, ఎస్టీ సెల్ పట్టణ నాయకులు భూక్యా శ్రీనివాస్, మైనార్టీ నాయకులు పక్రొద్దిన్ తదితరులుపాల్గొన్నారు.





## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు
- కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

**శామ్, ఫిబ్రవరి03(కెరటం ప్రతినిధి)**



వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధిలో అంబేద్కర్ సెంటర్ నందు వజ్ర హోటల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా పోట్ల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి తీసుకురావటానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అరాచక పాలన గురించి ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రతి ఒక్కరూ గడపగడపకి తిరిగి తెలియజేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాహుల గాంధీ వరంగల్లో ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్ గురించి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలను గురించి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో టిపిసిసి సభ్యులు బాలశౌరి, మైనార్టీ నాయకులు గౌస్, పాల్వంచ మం డల అధ్యక్షులు గద్దల రమేష్, పట్టణ నాయకులు కాపా శ్రీను, మురళి, మంగయ్య, యువజన నాయకులు హెచ్ మధు, గిరిప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.